# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

మంగళవారం | 1 | జూలై | 2025 | పేజీలు: 7






# ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణ చర్యలు

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూన్30 (ప్రజాజ్యోతి ):** ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించాలంటూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె స్వయంగా పాల్గొని ప్రజలనుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి వెంటనే పరిష్కార మార్గాలు చేపట్టాలని ఆదేశించారు. వానాకాలం నేపథ్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ పనుల్లో నిర్లక్ష్యం జరుగకూడదని స్పష్టం చేశారు. వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలంటే అన్ని శాఖలు లక్ష్యంగా నిర్దేశించిన మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించేందుకు అన్ని శాఖలూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) గోడ ప్రతిని కలెక్టర్ ఆవిష్కరించారు. డీట్ యాప్ ద్వారా యువత ఉపాధి అవకాశాల సమాచారం పొందవచ్చని, విద్యార్హతలు, నైపుణ్యాలు నమోదు చేసుకుంటే, కంపెనీల నుంచి అవకాశాలు పొందగలుగుతారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యల పరిష్కారానికి చర్యలు

### ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త

### ప్రజావాణి కి 252 దరఖాస్తులు

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30, (ప్రజా జ్యోతి):** గిరిజన ప్రజల సమస్యల పరి ష్కారానికి త్వరితగతిన చర్య లు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవా రం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ఛాంబర్ లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించారు. ఇంద్రవెల్లి మండలం సమ్మక్క గ్రా మానికి చెందిన భీంరావ్ తనకి కిరాణా దుకాణం కొరకు లోన్ మంజూరు చేయాలని, నార్నూ ర్ మండలం గుండాల గ్రామాని కి చెందిన ప్రవీణ్ తనకి ల్యాబ్ ఇప్పించాలని,ెంబ్బనమండలం ఖావీగూడ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ తనకు టెంట్‌హౌస్ మంజూరు చేయాలని కోరారు. పింఛన్, ఇందిరమ్మఇళ్లు, రైతు భరోసా,స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రె వెన్యూ శాఖలకు సంబంధించి నసమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పిం చారు. సమస్యల పరిష్కా రానికి వెంటనే చర్యలు తీసుకో వాలని పివో సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ (పీవీటి జీ) మెస్రం మనోహర్ , డిడి అం బాజీ రావు, పిఏచ్ఓ సందీప్ కుమార్, ఏడిఎంఏచ్ఓ కుడిమేత మనోహర్, ఏఓ దామోదర స్వామి, మనోహర్, మేనేజర్ శ్యామల, డిపిఓ ప్రవీణ్, జేడీఎం నాగభూషణం, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శేష జీవితాన్ని గడపాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- పదవి విరమణ తర్వాత సా ధ్యమైనంత పనిచేస్తూ ఆరో గ్యంగా ఉండాలి
- పదవి విరమణ పొందిన బేల ఏఎస్ఐ ఎం లింగన్న
- షాలువ, పూలమాలతో సత్క రించిన జిల్లా ఎస్పీ
- కుటుంబ స భ్యులతో శేష జీవితాన్ని గడ పాలని సూచన



2



# ఆపరేషన్ ముస్కాన్ -11 ను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30, (ప్రజా జ్యోతి): ఆపరేషన్ ముస్కాన్ ఫేజ్-11 , ఆపరేషన్ స్మైల్ పై బాలల రక్షణ విభాగం (ఐసిపిఎస్), డిడబ్లుఓ ఆధ్వర్యంలో కన్వర్జెన్స్

మిగతా 2లో..

# ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శేష జీవితాన్ని గడపాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

పదవి విరమణ తర్వాత సా ధ్యమైనంత పనిచేస్తూ ఆరో గ్యంగా ఉండాలి

పదవి విరమణ పొందిన బేల ఏఎస్ఐ ఎంలింగన్న



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30, (ప్రజా జ్యోతి):** పదవీ విరమణ పొందిన ఉ ద్యోగులు తమ ఆరోగ్యాన్ని కా పాడుకుంటూ శేష జీవితాన్ని గ డపాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. పోలీ సు వ్యవస్థలోకి 1985 సంవ త్సరంలో అడుగుపెట్టి సుదీర్ఘ కాలం పాటు ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లాలో దాదాపు అన్ని పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వర్తించి సోమవారం పద వీ విరమణ పొందుతున్న ఏ ఎ స్ ఐ ఎం లింగన్నను జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసు ము ఖ్య కార్యాలయానికి ఆహ్వానిం చి పదవీ విరమణ కార్యక్రమా న్ని నిర్వహించారు. మొదటగా పదవీ విరమణ పొందుతున్న అధికారి బేల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్ఐ ఎం లింగన్న కు  శాలువా పూ లమాలతో సత్కరించి బహు మతి ప్రధానం చేసి మిఠాయి తినిపించి పదవి విరమణ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ పదవీ విరమణ అనం తరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు పనులు చేసుకుంటూ ఆ రోగ్యాన్ని కాపాడుకుంటూ ఉం డాలని సూచించారు. 1985 బ్యాచ్ లో పోలీసు కానిస్టేబుల్ గా పోలీసు వ్యవస్థలోకి అడు గుపెట్టి అంచలంచలుగా 2012 లో హెడ్ కానిస్టేబుల్ గా 2016 లో ఏఎస్ఐగా పదోన్నతి పొంది జిల్లా పోలీసు ఉన్నతాధికారు లచే పలు అవార్డులను, రివా ర్డులను అందుకొని సర్వీస్ లో ఎలాంటి రిమార్కులు లేకుండా సక్రమంగా విధులు నిర్వర్తించ డం జరిగిందని అన్నారు. దా దాపు 15 సంవత్సరముల పా టు జనరల్ డ్యూటీ నిర్వహిం చి సమాజంతో మమేకమై వి ధులను నిర్వర్తించారు. ఈ పదవి విరమణ కార్యక్రమంలో జైన థ్ సిఐ డి సాయినాథ్, సీసీ కొం దరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వ ర్లు సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను తక్ష ణ మే పరిశీలించి పరిష్కరిం చాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30, (ప్రజాజ్యోతి):** ప్రతి సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి లో ప్రజ లు సమర్పించిన దరఖాస్తుల ను పరిశీలించి తక్షణమే పరి ష్కరించాలని జిల్లా కలెక్టర్ రా జర్షి షా ఆదేశించారు. ప్రజా ఫి ర్యాదులలో భాగంగా సోమవా రం కలెక్టరేట్ సమావేశ మంది రంలో నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అ దనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్ర తో కలసి దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ మండ లాల నుండి వచ్చిన ఫిర్యాదు లకు సంబంధించి ఆయా శాఖ ల వారీగా  98  వచ్చాయని తెలిపారు. సంబంధిత అధికా రులు తక్షణమే స్పందించి అర్జీ దారుని సమస్యను పరిష్కరిం చాలని ఆదేశించారు. ఇందిర మ్మ ఇళ్ల కు సంబంధించిన ఫి ర్యాదుల కౌంటర్ ను ప్రత్యేకం గా ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. ఈ ప్రజావాణి లో  ఆ యా శాఖల జిల్లా అధికారు లు, రెవెన్యు సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలలో సదుపాయాలు కల్పనకు చర్యలు

అదనపు కలెక్టర్  దీపక్ తివారి



**కొమరం భీం జిల్లా ప్రతినిధి , జూన్ 30 (ప్రజాజ్యోతి):** కొమురం భీమ్ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కళ్యాణితో కలిసి ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్ళతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా అద నపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరయ్యాయని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్రమంలో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన నివేదికలు రూపొందించాలని, కళాశాలలో ముఖ్యంగా త్రాగునీరు, మూత్రశాలలు సౌచాలయాలు, గదులలో విద్యుత్ సరఫరా ఫ్యాన్లు భవనాలు, మూత్రశాలల మరమ్మత్తులు, షెడ్డు నిర్మాణం – మరమ్మత్తులు, కుర్చీలు బెంచీలు, ఇతర ఫర్నిచర్ కొనుగోలు, కిటికీలు, ప్రహరీ గోడ మరమ్మత్తులు కంప్యూటర్, ప్రింటర్ కొరకు అవసరమైన జాబితాను సిద్ధం చేసి అందించాలని తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు  అనంతరం కళాశాలల వారీగా వసతుల కల్పనపై సమీక్షించారు  కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు

ప్రపోజ్ చేసిన కొయ్యల ఏమాజి, పోషం



**బెల్లంపల్లి,జూన్ 30 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడుగా సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు ఎన్నిక పట్ల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి హర్షం వ్యక్తం చేశారు. సీనియర్ న్యాయవాదికి, పార్టీ విధేయునికి దక్కిన గౌరవంగా అభివర్ణించారు. ఆయన క్రమశిక్షణ కలిగిన గొప్ప నాయకుడు అని తెలిపారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన పేరును ప్రపోజ్ చేసే అవకాశం నాకు కల్పించి గౌరవం కల్పించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆయన నామినేషన్ పత్రాలపై కొయ్యల ఏమాజి, అరుముల్ల పోషం ప్రపోజ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన రామచందర్ రావు ను అభినందించారు.

# ప్రజల పక్షపాతి జర్నలిస్టు వెంకట్రాజ్

రాజా రమేష్, బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్



**చెన్నూరు, జూన్ 30 (ప్రజాజ్యోతి):** ప్రశ్నించే గొంతుకగా నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో ప్రజాపక్షం విలేకరి వెంకట్రాజ్ పనితీరు భేష్ అని బీఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ రాజారమేష్ అన్నారు. ఇటీవలే జర్నలిస్టు వెంకట్రాజ్ వర్కింగ్ జర్నలిస్టు ఆఫ్ ఇండియా యూనియన్ సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం అయిన సందర్భంగా చెన్నూరు ప్రెస్‌క్లబ్‌లో వెంకట్రాజ్‌ను కార్యకర్తలతో కలిసి రాజా రమేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అధికారపార్టీ నాయకుల బెదిరింపులకు సైతం తలొగ్గకుండా ప్రజా సమస్యలపై ధైర్యంగా కథనాలు రాస్తుండడం హర్షనీయమని, కష్టకాలంలో జర్నలిస్టు వెంకట్రాజ్ కు అండగా ఉంటామని రాజా రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎండీ నవాజోద్దీన్, నాయకులు రెవెళ్లి మహేష్, సాంబా గౌడ్, నాయిని సతీష్, బోగే భారతి, ఎండీ నయాబ్, నెన్నెల భీమయ్య, జలీల్, రాజు పాల్గొన్నారు.

# ఆపరేషన్  ముస్కాన్ - 11ను విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి ...)





సమావేశం కలెక్టర్ క్యాంప్ కార్యా లయంలో సోమవారం సాయం త్రం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సం బంధిత లైన్  డిపార్ట్మెంట్ వి భాగాలతో నిర్వహించారు. ఈ  సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా మాట్లాడుతూ ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయా లని, జూలై 1 నుంచి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ ను అన్ని శాఖల అధికారుల సమన్వ యంతో నిర్వహించాలన్నారు. ప్రతి అధికారి పక్కా ప్రణాళిక రూపొందించు కొని బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేలా కృషి చేయాల న్నారు. బాలకార్మికు లు కనిపిస్తే 1098 కు వెంటనే సమాచారం అందించేలా ప్రజ ల్లో అవగాహన కల్పించాల న్నారు. బాల కార్మికులను పని లో పెట్టుకున్న వారికి చట్ట ప్రకా రం శిక్షలు పడే విధంగా చర్య లు తీసుకోవాలన్నారు. అదిలా బాద్, ఉట్నూర్  డివిజనల్ లో ఒక్కో బృందాన్ని ఏర్పాటు చే శామన్నారు. ఈ బృందాలు జి ల్లా వ్యాప్తంగా ఉన్న ఇటుక బ ట్టీలు, వివిధ రకాల పరిశ్రమ లు, బస్‌స్టేషన్‌లు, ట్రాఫిక్ జం క్షన్‌ల వద్ద క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. కుటుం బాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చేలా ప్రణాళిక రూ పొందిం చుకోవాలన్నారు. ఈ సందర్భం గా ఇటీ వలే బాల కార్మికుడిని పనిలో పెట్టుకున్నందుకు ఓనర్ పై కేసు నమోదు చేయడం జరి గింద న్నారు. ఇలాంటి సంఘట నలు పునరా వృతం కాకుండా సంబంధిత అధికారులు ప్రత్యే క చర్యలు చేపట్టి జిల్లాలో దు కాణాలను తనిఖీ చేసి బాల కార్మికులను గుర్తించి తగు చర్య లు తీసుకో వాలని ఆన్నారు. బడీడు  పిల్లలను గుర్తించి పాఠ శాలల్లో, హాస్టల్‌లో, రెసిడెన్షి యల్ స్కూల్లో అడ్మిషన్  చేయించాలని, సంబంధిత అధి కారుల ను ఆదేశిం చారు. మిష న్ వాత్సల్య యాప్ లో అప్ లోడ్ చేయాలనీ ఆన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ కి ఇప్పటివరకు ఎన్ని కాల్స్ వ చ్చాయి, చైల్డ్ మ్యారేజ్ లు ఎ న్ని అయ్యాయి, చైల్డ్ బెగ్గింగ్ ఎంతమందిని గుర్తించారు, గు ర్తించి ఏం చర్యలు తీసుకున్నారని సంబంధిత అధికా రులను అడిగి తెలుసుకొని దిశానిర్దేశం చేశారు. ఆపరేషన్ ముస్కాన్ ముఖ్య ఉద్దేశం తప్పిపోయిన పిల్లలను తిరిగి వారితల్లిదండ్రు ల వద్దకు చేర్చుటకు దర్పన్ అ ప్ ఉపయోగించాలని సూచిం చారు. భిక్షాటన పిల్లలను వీధి బాలలను బాండెడ్ లేబర్ పిల్ల లను గుర్తించి వారందరికి పున రావాసం కల్పిస్తూ పాఠ శాలలో చేర్పించి పిల్లల భవిష్యత్తును చక్కదిద్దేలా ఆయా శాఖల స మన్వయంతో చర్యలు చేపట్టి ఈ ఆపరేషన్ ముస్కాన్‌ను విజయవంతం చేయాలని ఆ న్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, డి ప్యూటీ లేబర్ కమిషనర్ ము త్యం రెడ్డి, జిల్లా విద్యాశాఖ అ ధికారి శ్రీనివాస్, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాజేంద్ర ప్ర సాద్, సిడబ్ల్యూసీ చైర్మన్ (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) వెంకట్ స్వా మి, సభ్యులు దశరథ్, డేవిడ్, సమీరుల్లా ఖాన్, సిఐలు చంద్ర శేఖర్, అంజమ్మ, పద్మ, గుణ వంత్ రావు, ఎస్సై హకీం, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డి నేటర్ సతీష్ కుమార్, ష్యూర్ ఎన్జీవో డిస్టిక్ కోఆర్డినేటర్ కె.వినోద్, డిసిపి యు సిబ్బంది పద్మ, అశ్విని, శ్రీ కాంత్, వినోద్, పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు



**జైనూర్,జూన్ 30 (ప్రజాజ్యోతి) :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో సోమవారం అధికారులు నాయకులు వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభించారు. జైనూర్ లో జరిగిన వన మహోత్సవ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడి మెత విశ్వనాథరావు పాల్గొని మాట్లాడుతూ నాటిన మొక్కల సంరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన మండల కేంద్రం లోని కన్యాక పరమేశ్వరి వాసవి మాత ఆలయం ప్రాంగణంలో అధికారుల నాయకులతో కలిసి సామూహికంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ విశ్వనాథ్ మాట్లాడుతూ అడవుల సంరక్షణ తోనే మానవాళి ముడిపడి ఉందని ఆ దిశలో ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. పొలం గట్లు,ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల ఆవరణలో మొక్కలు నాటడంతో పాటు ఇంటి పేరట్లో పండ్లు, పూల మొక్కలు నాటి సంరక్షించుకోవాలన్నారు. గ్రామాల్లో టేకు, వెదురు, నీలగిరి ఇతరత్రా ఉద్యానవన మొక్కలు నాటేందుకు ముందుకు వచ్చే ఆసక్తి గల రైతులకు మొక్కలు పంపిణీ చేయాలన్నారు.

**ఉషగా ఆసుపత్రిలో మొక్కలు నాటిన అధికారులు**

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని ఉషగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి వైద్యాధికారి రాజు ఆధ్వర్యంలో అధికారులు వైద్య ఉద్యోగులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నాటిన మొక్కలను పరిరక్షించాలని కోరారు గతంలో నాటిన మొక్కలు నేడు చెట్లుగా పెరిగి నిదర్శనం ఇవ్వడం సంతోషకరమని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీ ఓ మోహన్, ఈజీఎస్ ఏపీవో నగేష్, ఈసీ అంకుష్ టెక్నికల్ అసిస్టెంట్, రాజలింగు, లింగేశ్వర్, ఆత్మారాం, సురేందర్ గౌడ్, జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ, ఇన్చార్జి ఈఓ కురుషంగ ఆనందరావు వైద్యాధికారి బండి రాజు,సూపర్వైజర్లు జాదవ్ రమేష్, ఉమారాణి, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మండాడీ లింగు, పంద్రా షేకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెస్రం అంబాజీరావు, బాబు పఠాన్, దుండుగుల మహేష్, కనక గంగారాం, కుమరం శంకర్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి ముత్యపు వార్ విశ్వనాథ్, ఎఫ్ ఏ ఆత్రం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బీఐ 70వ వార్షికోత్సవం సేవా కార్యక్రమాలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 30 ( ప్రజాజ్యోతి):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) స్థాపించబడి జూలై 1955 నుంచి రేపటితో 70వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లాలోని మొత్తం 19 ఎస్బీఐ శాఖల ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ప్రారం భమైన సంస్థ, 1955 జూలై 1న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా రూపాంతరం చెంది, ప్రస్తుతం దేశవ్యాప్తంగా 22,970 శాఖలతో విస్తరించి, దేశంలోనే అతిపెద్ద బ్యాంకుగా ఎదిగిందని వివరించారు. వినియో గదారులకు సురక్షితంగా, వేగవంతంగా, విశ్వసనీయ సేవలు అందించడమే తమ లక్ష్యమని, ప్యూర్ బ్యాంకింగ్, నథింగ్ ఎల్స్ అనే నినాదంతో బ్యాంక్ ముందుకు సాగుతోందని అన్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా రక్తదాన శిబిరాలు, అనాథాశ్రమాలకు అవ సరమైన వస్తు సామగ్రి పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు అవ సరమైన సామగ్రి అందజేశామని రామ్ గోపాల్ పేర్కొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**సిరికొండ మండల జూన్ 30 (ప్రజాజ్యోతి):** సిరికొండ మండల కేంద్రానికి చెందిన బొడ్డు ప్రేమలకి మంజూరు అయిన రూ. 17,000, మండలంలోని సొంపల్లి గ్రామానికి చెందిన యమునజీకి మంజూరు అయిన రూ. 25,500, బజార్ హత్నూర్ మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన బొంగురాల సంగీతకి మంజూరు అయిన రూ. 17,000 ల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను నెరడిగొండ మండల కేంద్రంలో గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్



**కొమరం భీం జిల్లా ప్రతినిధి , జూన్ 30 (ప్రజాజ్యోతి):** కొమురం భీం జిల్లాలోని రైతులకు ఎరువులు విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు జిల్లాలోని పెంచికల్ పేట మండల కేంద్రంలోని కృష్ణ వెంకట సాయి విత్తనాలు ఎరుగుల దుకాణాలలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఫర్టిలైజర్ దుకాణాలలో ఎరువులు విత్తనాల స్టాకు, రిజిస్టర్ ను పరిశీలించారు సందర్భంగా జిల్లా అదరపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఎరువులు విత్తనాలు నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని అది కథలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దుకాణం ముందు స్టాకు నిల్వ, ధరల పట్టిక వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం యూరియా, డి.ఎ.పి., ఇతర మందులు, విత్తనాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా డి.ఎ.పి. కొరత లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించాలని, రైతుల వద్ద నుండి ఫిర్యాదు వస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు నకిలీ నిషేధిత విత్తనాలు ఎరువుల విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు దుకాణాల నుండి ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసిన రైతులను చరవాణి ద్వారా సంప్రదించి కొనుగోలు ధరల వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాగజ్ నగర్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు మనోహర్ వ్యవసాయ శాఖ అధికారులు తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల తెరిపించాలి



**నార్నూర్, జూన్ 30 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలు తెరిపించాలని మండలంలోని మలంగి గ్రామంలో ఈనెల 12న పాఠశాలలు ప్రారంభం కావడంతో ఇప్పటివరకు పాఠశాలలు మూసి ఉన్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు పాఠశాలలో నిరసన తెలిపారు 30 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని విద్యార్థులు చదువుకు దూరమై నష్టపోతున్నారని ఇప్పటికైనా విద్య శాఖ అధికారులు స్పందించి ఉపాధ్యాయులు నియమించాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల విద్యార్థులు కలిసిడి ఓ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు. నిరసన కార్యక్రమంలో జాదవ్ గణేష్ సురేష్ శంకర్ శాంతరావు భారత్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



**బోథ్, జూన్ 30, (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని కౌట బి గ్రామ సమీపంలోని మసీదు వద్ద గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ యొక్క పేజ్ వైర్ తెగి న్యూటల్ వైర్‌పై పడడంతో తడితో ఉన్న భూమికి విద్యుత్ ప్రసారం జరిగి ఎద్దు మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం గ్రామానికి చెందిన ఎడ్మల రమణ రెడ్డి అనే రైతు తన పొలంలో పనిచేసే ధర్మయ్యలు పొలం పనులు ముగించుకొని ఎడ్ల బండితో ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో గల ట్రాన్స్ఫార్మర్స్ వద్ద విద్యుత్ షాక్ కు గురికావడంతో ఎడ్ల బండిలోని ఒక ఎద్దు మృతి చెందింది. ఎడ్ల బండిని నడిపిస్తున్న వ్యక్తి తృటిలో ప్రాణాపాయస్థితి నుండి బయటపడ్డాడు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు 60 వేల వరకు ఉంటుందని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని బాధిత రైతు ఎడ్మల రమణ రెడ్డి వేడుకుంటున్నాడు. అసలే వర్షాకాలం నిత్యం పదుల సంఖ్యలో ఆ మార్గం గుండా ప్రజలు, రైతులు తమ రాకపోకలను కొనసాగిస్తారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి ట్రాన్స్ఫార్మర్స్ ల వద్దగల విద్యుత్‌తీగలను సరిచేయాలని కోరుతున్నారు.

## రైతులు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి



**కుంటాల,జూన్ 29 (ప్రజా జ్యోతి):** సోమవారం కుంటాల మండలం లోని అందకూరు గ్రామం లోని జామ మరియు ఆయిల్ పామ్ తోటల సందర్శన లో భాగంగా భైంసా డివిజన్ ఉధ్యాన అధికారి జావీద్ పాషా తెలిపారు, రైతులకు ఉద్యన శాఖ ద్వారా ఈ సంవత్సరం పండ్ల తోటలకు (మామిడి, జామ, బొప్పాయి, అరటి, సీతాఫలం, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ తోటలకు) 50% రాయితీ, మరియు తీగజాతి కూరగాయలు కొరకు శాశ్వత పందిళ్ల్ పథకం ద్వారా 50%రాయితీ, ఆయిల్ పామ్ తోటలకు సబ్సిడీ యివ్వడం జరుగుతుంది, డ్రిప్ పరికరాలు అందించబడుతుంది కావున రైతు సోదరులు వినియోగించుకోగలరాని తెలిపారు ఈ కార్యక్రమం లో రైతులు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ సాగర్ రావు, నవీన్ ఆయిల్ ప్లామ్ క్లస్టర్ అధికారి . శ్రీనివాస్ పాలుగోన్నారు.

## ప్రజల సౌకర్యార్థం నీటి బోరు



**బెల్లంపల్లి, జూన్ 30 (ప్రజాజ్యోతి):** గత కొన్ని రోజులుగా తాండూర్ గ్రామపంచాయతీ కొత్తగుడిసెలు అశోక్ నగర్ ప్రజలకు నీటి కొరత ఉందని తెలిసి ఇచ్చిన హామీ ప్రకారం గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశానుసారం రెండు బోర్లు తాండూరు మండల అధ్యక్షులు ఎండి ఈసా మాజీ ఎంపీపీ సిరంగిశంకర్ ఆధ్వర్యంలో బోర్లు వేయించడం జరిగింది . దీనిపట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ బోర్ ఏర్పాటుతో నీటికొరత ఏర్పడకుండా మేలు జరుగుతుందని ఎమ్మెల్యే గడ్డం వినోద్ కి సహకరించిన ఈసా సిరంగిశంకర్ గార్లకి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో తాండూరు మండల యూత్ అధ్యక్షులు విష్ణు కళ్యాణ్ నాయకులు హరీష్ అనిల్ రవి వంశీ రాజేశం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రోడ్ల దుస్థితి పట్టించుకోని అధికారులు

**బిజెపి నాయకురాలు న్యాయవాది నల్లుల సంగీత**



**బెల్లంపల్లి, జూన్ 30 (ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి పట్టణలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ నుండి, బజారు ఏరియా మార్కెట్ వరకు రోడ్లు గుంతలు పడి ప్రమాదకరంగా మారి ప్రజల వాహనాల రాకపోకలకు ఇబ్బంది మారిన ఏ అధికారులైనా ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవడం లేదని బెల్లంపల్లి బీజేపీ నాయకురాలు న్యాయవాది నల్లుల సంగీత ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాత్రి సమయంలో రోడ్లపై నిలిచిఉన్ననీళ్లతో గుంతలు కనపడక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఎవరికైనా టూ వీలర్ వాళ్ళు బండ్లు అదుపు తప్పి పడిపోతే ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని, అలా అయితే వాళ్ల కుటుంబాలు రోడ్డు మీద పడతాయని అలాంటి సంఘటన జరగకముందే అధికారులు స్పందించి ఈ రోడ్ల మరమ్మత్తు చేయాలని వెంటనే అధికారులు స్పందించి రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని కోరారు, లేనిపక్షంలో ప్రజలతో ఇదే రోడ్లపై కూర్చొని ధర్నా చేస్తామని ఆమె తెలిపారు.

## ఖానాపూర్ తహసిల్ కార్యాలయంలో ప్రజావాణి




**ఖానాపూర్ జూన్ 30 (ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అనుగుణంగా ఖానాపూర్ తహసిల్ కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన మండలస్థాయి అధికారులు ఆన్లైన్లో జిల్లా కలెక్టర్కు అందుబాటులో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ మండల స్థాయిలో సమస్య ప్రజాప్రపిర్యాదుల్లో వస్తే వెంటనే జవాబు దారితనంగా కలెక్టర్ ఎప్పుడు ఆదేశిస్తారో నిర్మలో ప్రజావాణి జరిగేంతవరకు ఖానాపూర్లో సైతం అధికారులు పాల్గొన్నారు ఎంపీడీవో సునీత ఎంపీఓ చిక్యాల రత్నాకర్ రావు ఎమ్మార్వో సీనియర్ అసిస్టెంట్ సబిత ఆర్ అండ్ బెడ్ రూమ్ అసిస్టెంట్ వెస్లీ పంచాయతీరాజ్ జూనియర్ అసిస్టెంట్ మబ్బులు అబ్దుల్ సర్టిజ్ పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన సెర్ప్ ఉద్యోగుల సేవలు మరువలేనివి

## బదిలీపై వెళ్తున్న డిఆర్డిఏ ఉద్యోగులకు ఘణంగా వీడ్కోలు

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30, (ప్రజా జ్యోతి):** జిల్లాలో నిరుపేదలకు, పేదలకు సెర్ప్అమలు చేస్తున్న పథ కాలను అందించడంలో విశేషం గా కృషి బదిలీ పై వెల్తున్న ఉ ద్యోగులు, డిపిఎంల సేవలు మరవలేనివని డిఆర్ డిఎ ఏపిడి జాదవ్ గోవిందరావు అన్నారు. రాష్ట్ర పేదరిక నిర్మూ లన సంస్థ గ్రామీణ ప్రాంతాల లోని నిరుపేదలు పేదలకు అం దిస్తున్న పథకాలను చేరవే ర్చడంలో గత 25 సంవత్సరాల నుంచి పేదల నిరుపేదలకు అందించిన డిఆర్డిఏ డిపిఎంల సేవలు మరువలేనివి అని డి ఆర్ డి ఏ డిఆర్డిఏ ఈపిడి గో విందరావు అన్నారు. రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థలో గ త 25న హైదరాబాద్ లో డిపి ఎంల బదిలీలో భాగంగా ఆది లాబాద్ జిల్లా నుంచి కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లా లకు బదిలీ అయిన డిఆర్డిఏ డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్లకు సో మవారం సాయంత్రం డి ఆర్ డి ఏ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈపిడి జే గో విందరావు మాట్లాడుతూ గత 2000 సంవత్సరం నుంచి నేటి 2025 సంవత్సరం వరకు సు మారు 25 సంవత్సరాల వారి సేవలు పేదల కోసమే అంకితం చేశారని అన్నారు. విధి నిర్వాహణలో ఎక్కడికి వెళ్లినా చిత్త శుద్ధితో మీ ఇద్దరిని నిర్వహించి మరింత మంచి పేరు తెచ్చుకో వాలని కోరారు. ఉద్యోగుల పరిధిలో భాగంగా ప్రతి ఉద్యో గికి బదిలీ అనేది సహజమని, ఎక్కడికి వెళ్లినా,ఏ జిల్లాకు వెళ్లినా పేదల సంక్షేమం కోసం పనిచేసే మన సంస్థ ద్వారా అందుతున్న పథకాలను, గ్రా మీణ ప్రాంతాలలోని పేదలు నిరుపేదలకు అందించి వారి ఆశీర్వాదాన్ని తీసుకోవాలని అన్నారు. గత 25 సంవత్సరా లుగా సుదీర్ఘకాలంగా ఆదిలా బాద్ ఉమ్మడి జిల్లాలోని పలు మండలాలలో అమలు చేసిన పథకాల విజయవంతంలో, పే దలకు అందించడంలో విశేషం గా కృషిచేసిన డిపిఎంలు బిట్ల



గంగన్న టి హేమలత. జాదవ్ శేషరావు, ఈ శోభారాణి, బా దావత్ నరేందర్ జిల్లాలోని ని రుపేదలు పేదల కోసం చేసిన సేవలను నెమరేసుకున్నారు. డిఆర్డిఏ కార్యాలయంలో గత 30 సంవత్సరాలు నుంచి అ టెండర్ గా సేవలందిస్తూ కూ డా పదవీ విరమణ చేయడం తో డిఆర్డిఓ డిపిఎం లతోపా టు ఆయనను కూడా పలువురు డిఆర్డి డీపీఎంలు ఏపీఎం లు, సీసీలు అడ్మిన్ అసిస్టెంట్లు డిఆర్డిఏ కార్యాలయ సిబ్బంది అందరు కలిసి శాలువాలతో సన్మానించి బోకెని అందించి వీడ్కోలు పలికారు. ఈ సన్మాన సభా కార్యక్రమంలో డిపిఎంలు ఎల్ సుగంధ, ఎస్ వకుల, డి ఆర్ డి ఏ ఏఓ గంగాధర్, ఏపి ఎంలు, సీసీలు, ఎమ్మెస్సీసీలు, డిఆర్డిఏ అడ్మిన్ లు, డిఆర్డిఏ కార్యాలయ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# 25 క్వింటాళ్ల ప్రభుత్వ రాయితీ బియ్యంస్వాధీనం

**నార్నూర్ సిఐ పి ప్రభాకర్**

**గాదిగూడలో ఇద్దరిపై కేసు నమోదు, రిమాండ్**

**పక్క సమాచారంతో దాడి, రెండు కిరాణా షాపుల్లో ప్రభుత్వ రాయితీ బియ్యం స్వాధీనం**



**నార్నూర్ జూన్ 30(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ లోని ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని అక్రమంగా పేదలకు అధిక ధరలకు అమ్ముతున్న ఇద్దరిపై గాదిగూడ మండల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి ఇద్దరిని రిమాండ్కు పంపడం జరిగిందని నార్నూర్ సిఐ పి ప్రభాకర్ తెలియజేశారు. గాదిగూడ మండల కేంద్రంలో కూర శివాజీ కిరాణా షాప్ నందు యజమాని కూర శివాజీ వద్ద 17.6 క్వింటల్లా ప్రభుత్వ రాయితీ బియ్యం లభించిందని, చట్ట వ్యతిరేకంగా అమ్ముతున్న కారణంగా అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా లోకారి కే గ్రామం నందు షేక్ జావిద్ కిరాణా షాప్ నందు యజమాని షేక్ జావిద్ వద్ద తనిఖీ చేయగా 7.3 క్వింటల్లా ప్రభుత్వ రాయితీ బియ్యం లభించిందని తెలిపారు. వీరి ఇరువురిపై వేరువేరుగా గాదిగూడ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేయబడ్డట్టు తెలిపారు వీరిద్దరిని ఈరోజు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎవరైనా రాయితీ బియ్యం తరలిస్తున్న నిలువ ఉన్న సమాచారాన్ని మెసేజ్ యువర్ ఎస్పి కార్యక్రమం ద్వారా ప్రారంభించిన 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా మెసేజ్ చేసి సమాచారం అందించగలరని తెలిపారు.





# ముగ్గురు దొంగల అరెస్ట్, రిమాండ్

- టూ టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు
- మత్తు పదార్థాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడు తున్న ముగ్గురు యువకులు
- దొంగతనం జరిగిన 24 గంటల్లోనే చేదించి నిందితులను పట్టుకున్న ఆదిలాబాద్ టు టౌన్ పోలీసులు




**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30, (ప్రజా జ్యోతి):** ఆదివారం ఉదయం రెండు గం టల సమయంలో రెండవ పట్ట ణ పోలీస్ స్టేషన్ లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రైల్వే స్టేషన్ వద్ద అనుమానిస్పదంగా ము గ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఆది లాబాద్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఏర్పాటు చేసిన పాత్రికా సమా వేశంలో వివరాలను వెల్లడిం చారు. విచారించిన వ్యక్తులలో నిందితులు మహమ్మద్ మోయిజ్ ఎం/శీ మహమ్మద్ షకీ ల్, న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ రాంనగర్, షేక్ సమీర్ ఎం/శీ షేక్ హుస్సేన్ చిలుకూరు లక్ష్మీ నగ ర్ అదిలాబాద్, షేక్ అబ్దుల్ ఫయాజ్ ఎం/శీ అబ్దుల్ రషీద్, చిలుకూరు లక్ష్మీ నగర్ ఆదిలా బాద్ ముగ్గురు వ్యక్తులు మ త్తుకు అలవాటు పడి తరచూ దొంగతనాలు చేస్తూ ఉంటారని తెలిపారు. ఈ సమయంలోనే ముగ్గురు కలిసి శనివారం ఉద యం రెండు గంటల సమయం లో రిమ్స్ హాస్పిటల్ పక్కనగల సాయి సేవ హాస్పిటల్ మెడిక ల్ షాప్ లో అక్రమంగా ప్రవేశిం చి డెస్క్ లో గల ఒక మొబైల్ ఫోను, 200 రూపాయలను నగదు, టర్మైన్ ఇంజక్షన్లు మూ డు, మెడజాలం ఇంజక్షన్ ఒక టి దొంగలించి పారిపోయారని తెలిపారు. వీరందరికీ మత్తు ప దార్థాలు సేవించే అలవాటు ఉన్నందున మత్తులో ఉండడా నికి ఇలాంటి ఇంజక్షన్లను మ త్తు పదార్థాలను దొంగలించార ని తెలిపారు. దొంగతనాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ 24 గం టల్లోనే దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగింద ని తెలిపారు. అందులోని మ హమ్మద్ మోయిజ్ అనే వ్యక్తి 22 న ఒక ఇంట్లో దొంగతనానికి పాల్పడి మావల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని తెలిపారు. గత 23 న దస్నా పూర్ లో గల దుర్గామాత మం దిరం లో డబ్బులు దొంగతనం చేసినందుకుగాను ఒక కేసు న మోదు అయిందని, గత 28 న శ్రీ సాయి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప క్కనగల కిరాణా షాప్ లో తా ళం పగల గొట్టి కౌంటర్లో నుండి వెయ్యి రూపాయల నగదును దొంగలించాడని తెలిపారు. ఇ తను పలు కేసులలో నిందితు డుగా ఉన్న విషయాన్ని తెలి పారు.

# ఆదివాసులను అడవులనుండి దూరం చేయకండి

- ఆర్ ఓ ఎఫ్ ఆర్ సాగు భూము ల్లో మొక్కలు నాటవద్దు
- షెడ్యూల్ 5 ప్రకారం గిరిజనుల హక్కులు కాపాడండి
- మాజీ ఎంపీ సోయం బాపు రావు




**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30, (ప్రజా జ్యోతి):** ఆదివాసులను అడవుల నుం డి దూరం చేసే జిఓ 49 ను ర ద్దు చేసి హరిత హారం పేరిట పోడు భూముల్లో మొక్కలు నాటడం మానుకోవాలని మా జీ ఎంపీ సోయం బాపూరావు కేంద్ర ప్రభుత్వాన్నీ కోరారు. సోమవారం న్యూఢిల్లీలో గిరిజన సంక్షేమ వ్యవహారాల శాఖ మంత్రి జ్యూయల్ ఓ రామ్ ను కలిసి తెలంగాణలో ఆది వాసు ల సమస్యలను, ముఖ్యంగా పోడు భూములకు పట్టాలు, జీవో 49 అంశాల పై చర్చించి వినతి పత్రం సమర్పించారు. టైగర్ కన్జర్వేషన్ పేరిట ఆసిఫా బాద్ కొమురం భీం జిల్లాను అడవుల నుండి గిరిజనులను దూరం చేసేందుకు అటవీ అధి కారులు ప్రయత్నిస్తున్నారని తె లిపారు. ఇప్పటికే మిగతా టైగ ర్ జోన్ లలో గిరిజనులునిత్యం ఇబ్బందులకు గురవుతున్నార ని అన్నారు. ఆసిఫాబాద్ కొమ రంభీం జిల్లాలో జీవో 49 కారణంగా 339 గ్రామాల ప్రజలపై పెను ప్రభావం చూపుతోందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభు త్వాలు గిరిజన హక్కులను కా పాడుతూనే అటవీ భూముల్లో హరితహారం పేరిట మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఆపివేయా లని మంత్రిని కోరారు. రాజ్యాం గం కల్పించిన ఐదవ షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీలోని షెడ్యూల్డ్ ఏరియాలో గిరిజనుల హక్కు లకు భంగం కలిగించకుండా చ ర్యలు తీసుకోవాలన్నారు. అట వీ ఉత్పత్తులపై ఆధారపడి జీ విస్తున్న ఆదివాసి గిరిజన కు టుంబాలకు న్యాయం చేయాల ని కోరారు. గిరిజనులు, గిరిజ నేతరులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు అందించే లా చూడాలని కోరారు.

**ప్రజల అభిప్రాయాలకు అను గుణంగా వ్యవహరిస్తాం: మంత్రి జుయల్ ఓ రామ్ హామీ**

ప్రభుత్వం చట్టాలు తీసుకొచ్చే టప్పుడు బహిరంగ విచారణ పేరుతో ప్రజల అభిప్రాయాల ను సేకరిస్తామని కేంద్రమంత్రి జుయల్ ఓరామ్ హామీ ఇచ్చిన ట్టు మాజీ ఎం పి సోయం బా పూరావు తెలిపారు. ఆదివాసి గిరిజనుల హక్కుల కు భంగం వాటిల్లకుండా చట్టాలను కాపా డుతామని, గిరిజనుల సంక్షే మం అభివృద్ధి విషయంలో ప్ర త్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. ఏ ప్రభుత్వమైనా జీ వోలు తీసేటప్పుడు ప్రజల అ భిప్రాయాలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఈ విష యంలో సానుకూలంగా చర్చిం చి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు సోయం బా పూరావు వివరించారు. త్వర లోనే తెలంగాణలో పర్యటించి గిరిజనుల స్థితిగతులపై పరిశీలిస్తామని కేంద్ర మంత్రి తెలిపా రు.

## మాటలకే పరిమితమైన మంత్రి



**చెన్నూరు, జూన్ 30 (ప్రజాజ్యోతి) :** అడ్డగోలు హామీలతో గద్దెనెక్కిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కనీసం నియోజక వర్గంలో అక్రమ దందాలు సాగనివ్వమని చెప్పిన మాట నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ రాజా రమేష్ అన్నారు. మైనింగ్, కార్మిక శాఖా మంత్రిగా భాద్యతలు చేపట్టిన నాడే అక్రమ ఇసుక, మట్టి దందాలు తావివ్వమని పేర్కొని నెల రోజులైనా కాకముందే చెప్పిన మాటలు మర్చిపోయాడని ఎద్దేవా చేశారు. సోమవారం కోటపల్లి మండలం ఎర్రాయిపేట గ్రామ సమీపంలో గల ఇసుక క్వారీలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ, ఎన్నికల వేళ నియోజకవర్గంలో ఓ కంపెనీ ఏర్పాటు చేసి 45వేల ఉద్యోగాలు ఇచ్చి నియోజకవర్గంలో నిరుద్యోగం అనే మాట లేకుండా చేస్తామని కల్లిబొల్లి కబుర్లు చెప్పి రెండేళ్లు గడుస్తున్నా దాని ఊసు ఎత్తడమే మానేషి యువతను మోసం మంత్రి గడ్డం వివేక్ మోసం చేసారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంత్రి బాపు, మాజీ జెడ్పిటిసి మోద తిరుపతి నాయకులు సాంబ గౌడ్, అయిత సురేష్ రెడ్డి, విద్యాసాగర్, నాయిని సతీష్, దోమకొండ అనిల్ అసంపల్లి సంపత్, నాయబ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై స్వచ్ఛంద సంస్థల ద్వారా సర్వే



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30, (ప్రజా జ్యోతి):** స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 లో భాగంగా గ్రామీణ ప్రాంతంలోని పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల ద్వా రా పురోగతిని అంచనా వేయు టకై వచ్చే 1 నుండి 27 వరకు జిల్లాలోని 20 గ్రామ పంచాయతీలను సందర్శించి పారిశుద్ధ్య పరిమితుల పై గ్రామాలు, జి ల్లాల పురోగతిని అంచనా వే యడం జరుగుతుందని, అం దులో భాగంగా జిల్లాకు స్వ చ్ఛంద సభ్యురాలు వచ్చి సో మ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందించారు. వివరాలను జి తేందర్ రెడ్డి ముఖ్య కార్యని ర్వాహణ అధికారి, జి.రమేష్ జిల్లా పంచాయతీ అధికారి కలిసి వివరించారు.

## పదవీ విరమణ అధికారికంగా నిర్వహించాలి

**భూక్య రాజేష్ నాయక్**

**ఖానాపూర్ జూన్ 30 (ప్రజా జ్యోతి ):** ఉపాధ్యాయ ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు భూక్య రాజేష్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యా యులు ఉద్యోగులు అంకితభావంతో 30 40 సంవత్సరాల సర్వీస్ కాలాన్ని విద్యార్థులకు అంకితం చేస్తారని ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చి దిద్దే వాళ్ళ రిటైర్మెంట్‌ను అధికారికంగా నిర్వహించి అదే రోజు పెన్షన్ మంజూరు పత్రాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని కొన్ని సంవత్స రాలుగా ఎస్సీ ఎస్టీ ఉపా ధ్యాయ సంఘంలతో వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడంలేదని రాష్ట్ర ప్రభు త్వము రిటైర్డ్ అయిన ఉద్యోగ ఉపాధ్యా యులకు రావలసిన డిఏ బకాయిలు జిపిఎఫ్ ఉద్యోగులు దాచుకున్న సొమ్మును వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికాంత్ వివిధ మండలాల విద్యాధికారులు మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం పాల్గొన్నారు.

# రైతాంగానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**కడెం,జూన్ 29 (ప్రజా జ్యోతి):** రైతాంగానికి సాగునీటి సమస్య ఉండకుండా ప్రభుత్వం నిరంత రం కృషి చేస్తుందని, రైతాంగా ని కి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఖానా పూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం మధ్యా హ్నం కడెం మండల కేంద్రంలో ని ఎడమ కాలువకు రూ 39 ల క్షల తో 16 కిలోమీటర్ల వరకు మరమ్మత్తుల పనులకు, అలా గే సదర్మాట్ కాలువకు రూ 34. 50 లక్షల తో 21కిలోమీటర్ల వ రకు మరమ్మత్తుల పనులకు ఎ మ్మెల్యే బొజ్జు పటేల్ భూమి పూజ చేసి పనులను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతంగానికి సా గునీటిని అందించ డానికి ఎ లాంటి ఇబ్బందులు తలెత్తకుం డా కాలువల మరమ్మత్తులు చే పడుతున్నామన్నారు. ప్రభు త్వం రైతుల అభివృద్ధి, సంక్షే మమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. లింగాపూర్ వద్ద కూ లిన సదర్మాట్ గోడను వెంటనే మరమ్మతులు చేయాలని, ఇరి గేషన్ అధికారులను ఆదేశిం చారు. అనంతరం ఇటీవలే చ నిపోయిన పలు బాధిత కు టుంబ సభ్యులను పరామర్శిం చి పలువురికి ఆర్థిక సహాయం చేశారు. ఆదర్శ పడకండి అం డగా ఉంటానని బరోసా ఇచ్చా రు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ విటల్ రాథోడ్,ఎంపిడిఓ అరుణ, మార్కెట్ కమిటీ చైర్మ న్ భూషణ్, మల్లేశ్ యాదవ్, సతీశ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ము స్కు రాజేందర్ రెడ్డి, ఆకుల ల చ్చన్న, జొన్నల చంద్ర శేఖర్, గో స్కుల మల్లేశ్ , బొంగు గంగన్న మండల అధికారులు, నాయ కులు తదితరులు పాల్గొన్నా రు.

## ప్రైవేట్ పాఠశాల ఔదార్యం



**బోథ్, జూన్ 30, (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రానికి చెందిన ఎన్నాం నవీన్ ఫొటోగ్రాఫర్స్ ఇటీవల మృతి చెందడంతో కుమారుడు రియాన్స్ విద్యాబ్యాసం కోసం నాగభూషషన్ మెమోరియల్ హై స్కూల్ యాజమాన్యం కరెస్పాండెంట్ కిషోర్ గొప్ప మనసుతో విద్యని ఉచితంగా అందించడానికి ముందుకొచ్చారు. నవీన్ కుమారుడికి ఎల్ కె జి నుండి పదవ తరగతి వరకు ఉచితంగా విద్యని అందించడానికి బాధత్య వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మరకంటి మహేష్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రాపాక విజయ్, ఆదిలాబాద్ జిల్లా ఫొటోగ్రఫీ ప్రెసిడెంట్ దొడ అశోక్,జిల్లా కమిటీ సభ్యులు బోథ్ మండల ఫొటోగ్రఫీ అధ్యక్షులు బుస లక్ష్మణ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నాగభూషషన్ మెమోరియల్ హైస్కూల్ కిషోర్ దంపతులకు ఘనంగా సన్మానించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామ పంచాయతీ బోర్ వెల్ స్థలాన్ని కబ్జా చేసిన మాజీ సర్పంచ్



**చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి వినతి**

**సిరికొండ మండల జూన్ 30 (ప్రజాజ్యోతి) :** సిరికొండ మండల కేంద్రంలో డి ఆర్ డిపో పక్కనే ఉన్న బోరింగ్ పంపు స్థలం కబ్జాకు గురైందని, ఆ స్థలం ను మాజీ సర్పంచ్ ఓ రుగంటి పెంటన్న కబ్జా చేశా ర ని ఆ కాలనీ వాసులు తెలిపా రు. బోర్ వెల్ తో సహా కబ్జా చే సు కోవడం వల్ల కరెంట్ లేని సమయంలో నీళ్ల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. గత 25 సంవత్స రాల నుంచి ఉన్న బోరింగ్ పం పును సిరికొండ మాజీ సర్పంచ్ ఓరిగంటి పెంటన్న కబ్జా చేయ డం వల్ల ఇబ్బందులు పడుతు న్నామని, తక్షణమే ఆయన పై చర్యలు తీసుకోవాలని సిరికొం డ పంచాయతీ కార్యదర్శి కి వి నతి పత్రం సమర్పించారు.

## డబ్ల్యూజేఐ నూతన అధ్యక్షుడిని సన్మానించిన జర్నలిస్టులు



**లక్షెటిపేట, జూన్30 (ప్రజాజ్యోతి) :** వర్కింగ్ జర్నలిస్ట్ అఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పార్వతి సురేష్ కుమార్ ను సోమవారం లక్షెటిపేట జర్నలిస్ట్‌లు సి4 కార్యాలయంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్వతి సురేష్‌కుమార్ మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల పరిస్థితి చాలా బాధాకరంగా ఉన్నాయని, అలాగే ప్రస్తుత సమాజంలో జర్న లిస్టులు ఎదురుకొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గంధం, సత్యనారాయణ, హైమద్, షారుక్, నరేష్, ప్రేమ్ కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ కార్యాలయానికి శంకుస్థాపన

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ జూన్ 30 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నా రం రైతులందరి పంట పొలాలకు రెండు పంటలకు సాగు నీటి అందించడమే తమ ధ్యేయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.జన్నారం మండల కేంద్రంలోని నీటిపారుదల శాఖ డివిజన్ కార్యాలయం ఆవరణలో రూ.35.5 లక్షలతో నిర్మించనున్న నూతన భవనానికి సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా రెండు పంటలకు నీరు ఇవ్వడానికి కృషి చేస్తానన్నారు.్ైతు ఆర్థికంగా బాగుంటేనే పల్లెలు బాగుపడ తాయని, పల్లెల అభివృద్ధియే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశమని ఆయన చెప్పారు.ఈ ప్రాంత రైతాంగానికి ఖరీఫ్ కు రబీ పంటలకు సాగునీరు అందించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రాంతాలతోపాటు పట్టణాలకు

# ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ జూన్ 30 (ప్రజా జ్యోతి):** ఖానా పూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడపాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదిలాబాద్ ఆర్టీసీ డీఎం ప్రతిమా రెడ్డిని ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆదిలాబాద్ ఆర్టీసీ డీఎం ప్రతిమా రెడ్డి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ని మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే డిఎంతో మాట్లాడుతూ ఉట్నూర్ జైనూర్ వయా లింగాపూర్, ఉట్నూర్ ఇందన్ పల్లి వయా జగిత్యాల, ఉట్నూర్ కలమడుగు, గోడిసిర్యాల,కడెం,ఖానాపూర్ దాకా ఉట్నూర్ నిర్మల్ కు ప్రత్యేక బస్సులను ఏర్పాటుచేసి నడపాలని ఆదేశించారు ఆదిలాబాద్ ఉట్నూర్ కు రాత్రి పూట వచ్చే 8 గంటల బస్సు టైంను పొడిగించాలన్నారు.ప్రజల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని బస్సులను నడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో గిరిజన రైతు ఆత్మహత్య



**సిరికొండ జూన్ 30, (ప్రజా జ్యోతి):** అప్పుల బాధ భరించలేక ఓ గిరిజన రైతు ఆత్మహత్య చేసు కున్న ఘటన ఒకటి సిరికొండ మండలంలోని చేటు చేసుకుం ది. గ్రామస్తులు పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం సిరికొండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన చాకటి జ్యోతి రామ్ (50) గత మూడు రోజు ల నుండి ఇంటికి రాక పోవ డంతో కుటుంబ సభ్యులు ఆం దోళన చెంది గ్రామ పెద్దలకు తె లపడంతో గ్రామస్తులు ఆచూకీ కొరకు చుట్టు ప్రక్కల గ్రామాల తో పాటు అడవి ప్రాంతం లో వెతికారు. జ్యోతి రామ్ తన చేను పక్కనే గుట్టపై చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెంది కని పించడంతో వెంటనే గ్రా మస్తు లు సిరికొండ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారు. వెంటనే సిరికొండ ఎస్ఐ సాయి కుమా ర్ తన వెంట కానిస్టేబుల్ ను తీ సుకొని సంఘటనా స్థలానికి చే రుకుని పరిశీలించారు. ఈ వి షయం తెలిసిన వెంటనే సిరి కొండ మాజీ జెడ్పిటిసి కుమ్ర చంద్రకళ రఘురాం, తలమద్రి మాజీ సర్పంచ్ జాలైజాకు, కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకు డు షేక్ ఇమామ్, షఫీ, గ్రామ స్తుల సహకారంతో మూడు కి లోమీటర్లు దూరం అడివి లో కనీసం 30 బైకుల సహకారం తో ఘటనాస్థలానికి చేరు కు న్నారు. ఆదివారం కావడంతో డాక్టర్లు అందుబాటులో లేకపో వడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెంటనే మాజీ ఎంపీ సోయం బాపూరావు, ఖా నాపూర్ ఎమ్మెల్యే వేడ్మబొజ్జు పటేల్, ఆత్రం సుగుణక్క, బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్ ల దృష్టి కి ఈ విషయం తీసుకుపోవడం తో వారితో పాటు జిల్లా కలెక్టర్ వరకు ఈ విషయం వెళ్లగా వా రి అందరి సహాయ సహకారా లతో బోథ్ నుండి తులసిరామ్ ఎంఎన్ ఓ రావడంతో ఘటన స్థలం వద్దనే ఆదివారం రాత్రి 10 గంటలకు పోస్టుమార్టం, శ వపంచనామ చేసి అక్కడే అం త్యక్రియలు పూర్తి చేశారు. అ నంతరం మృతుని ఇంటికి వెల్లి న మాజీ జెడ్పిటిసి కుమ్రచంద్ర కళ రఘురాం, మాజీ సర్పంచ్ జాకు, సీనియర్ నాయకుడు షేక్ ఇమామ్, షఫీ, కుటుంబ సభ్యులను పరామర్శించి, ధై ర్యాన్ని కోల్పోవద్దని నచ్చచెప్పి రఘురాం, తన వంతు ఆర్థిక సహాయం అందచేశారు. నారా య ణపూర్ గ్రామ పెద్దలు పటే ల్, మహాజన్, దేవరి తోపాటు గ్రామస్తులు సహాయ సహకా రాలు అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు సిరికొండ ఎస్సై తో పాటు పోలీసులకు కృతజ్ఞ తలు తెలిపారు.

# సమస్యలను వీలై నంత త్వరగా పరిష్కరించాలి

### ప్రత్యేకంగా సిబ్బందికి ప్రజా ఫిర్యాదులపై ఆదేశాలు
### సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమం నిర్వహణ
### 73 ఫిర్యాదులు ఎస్పీకి నేరుగా సమర్పించిన ఫిర్యాదు దారులు
### ఫోన్ ద్వారా సిబ్బందికి ఆదేశాలిచ్చి సమస్యలను పరిష్కరించాలని దిశ నిర్దేశం
### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30, (ప్రజా జ్యోతి):** బాధితుల సమస్యలను వీలై నంత త్వరగా పరిష్కరించాల ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఆదేశించారు.సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపిఎస్ ప్రజా ఫిర్యాదుల కా ర్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూ లల నుండి భారీ ఎత్తున ప్రజ లు తరలివచ్చి నేరుగా పోలీసు ముఖ్య అధికారికి తమ సమ స్యలను విన్నవించుకున్నారు. సమస్యలను విన్న వెంటనే జి ల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆ దేశాలిచ్చి బాధితుల సమస్య లను త్వరగా పరిష్కరించాలని సూచించారు. బాధితుల సమ స్యలను పరిష్కరించినప్పుడే పోలీసు వ్యవస్థ పై వారికి న మ్మకం మరింత పెరుగుతుంద ని తెలిపారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం లో దాదాపు 73 ఫిర్యాదులు పోలీసు ముఖ్య కార్యాలయా నికి వచ్చిన ప్రజలు అందించబ డిన వెసులుబాటును వినియో గించుకున్నారు. సుదూర ప్రాం తాల వారు జిల్లా ఎస్పీని నేరు గా సంప్రదించలేని వారు 8712 659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించాలని లేదా ఫిర్యాదులను వా ట్సాప్ ద్వారా తెలియజేయాల ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. పోలీసు ముఖ్య అధికారిని సంప్రదించి ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చే శారు. తమ సమస్యలను వెం టనే పరిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదు ల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, వామన్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# కుంరం భీం కన్జ ర్వేషన్ రిజర్వ్‌ను రద్దు చేయాలి




**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30, (ప్రజా జ్యోతి):** షెడ్యూల్ ప్రాంత హక్కులను కాలరాస్తూ ఆదివాసీలను అడ వికి దూరం చేసే విధంగా ఉన్న జిఓ 49 ను తక్షణమే రద్దు చేయాలనీ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టిఎజిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట సం ఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం గత మే 30న తాడోబా అందేరి రిజర్వ్ ఫారె స్ట్ ను కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ లో కలుపుతూ కుంరం భీం జి ల్లాలోని కాగజ్ నగర్- ఆసిఫా బాద్ పరిధిలో 334 గ్రామాల ను గజిట్లో పేర్కొంటూ తీసుకొ చ్చిన " జి.ఓ.నెం.49కుంరంభీం కన్జర్వేషన్ రిజర్వ్" ప్రాజెక్ట్ ను రద్దు చేయాలని కోరారు. ఇక్కడ ఈ రిజర్వ్ ఫారెస్ట్ చేపడుతున్న సందర్భంగా ప్రభుత్వం నుండి మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు, త్రీ ఫేజ్ కరెంట్, ఇతర సదుపాయాలు అన్ని ఫారెస్ట్ అధికారు లు నిలిపివేశారని, ఈ జిఓ.నెం 49 ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా ఉన్నందున ఈ జిఓను తక్షణమే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్య క్షులు ఆత్రం కిష్టన్న, నాయకులు కొట్నాక్ సక్కు, సిడాం మాధవ్, మరప కిస్టు, దండంజదాసు, స్వామి, పోచక్క, సురేందర్ పాల్గొన్నారు.

## మూతబడిన ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభించిన మండల విద్యాధికారి



**లక్షెట్టిపేట,జూన్30 (ప్రజాజ్యోతి):** లక్షెట్టిపేట మండలంలోని కొత్త కొమ్ముగూడం గ్రామంలో గత సంవత్సర కాలంగా పాఠశాల మూతబడి విద్యార్థులు ప్రైవేటు, ఇతరత్ర బడులు పోయేవారు. గ్రామస్థుల సహకారంతో మండల విద్యాధికారి శైలజ, పాఠశాల సముదాయ చైర్మన్ తిరుపతి, సీఆర్‌పీ విద్య, ఉపాధ్యాయురాలు సంధ్య రాణి, పంచాయితీ సెక్రటరి సురేందర్, కారోబార్ మహేష్ లు నిరంతరం గ్రామస్థులను చైతన్యపరచి బడి మానేసిన, బడి ఈడు పిల్లలను చేర్పించారు. ఈ సందర్భంగా విధ్యాధికారి శైలజ మాట్లాడుతూ ప్రతి రోజు పిల్లలని బడికి పంపాలని, బడిలో యూనిఫామ్స్, పుస్తకాలు, ఆరోగ్యకరమైన మద్యాహ్నభోజనం అందిస్తారని అలాగే ప్రతి విద్యార్థినీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ బడిలో చదివే పిల్లలు శారీరకంగా, మానసికంగా ధృడంగా వుంటారని ఇక్కడ చదివే పిల్లలకు భవిష్యత్తులో త్రిబుల్ ఐటీ, ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ పరీక్షలకు అర్హులు అవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శైలజ, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ తిరుపతి, సీఆర్‌పీ విద్య, ఉపాధ్యాయురాలు సంధ్యరాణి,పంచాయితి సెక్రటరీ సురేందర్‌లతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు. మూత బడిన పాఠశాల మళ్ళీ తెరుచుకోవటంతో హర్షం వ్యక్తం చేసారు.

# బెదిరింపులకు పాల్పడిన ము గ్గురు విలేకరుల అరెస్టు, రిమాం డ్

### ఇచ్చోడ సీఐ బండారి రాజు



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30, (ప్రజా జ్యోతి):** బెదిరింపులకు పాల్పడిన ముగ్గురు విలేకరులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ట్లు ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలిపారు. నేరడిగొండకు చెందిన గాజుల దేవేందర్, షేక్ ఫస్యుద్దీన్, గాజుల శ్రీకాంత్‌ల ను అరేస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. ఇ చ్చోడ సీఐ బండారి రాజు తెలిపిన వివరాల ప్రకారం ఫిర్యాదుదారు, బాధితుడు సుర్జాపూ ర్ గ్రామం నేరడిగొండ మండలం కు చెందిన టగరే కిసాన్ దాస్ తన ఇంట్లో తన కూతుర్ల పెళ్లిలు ఉండడంతో పండిన జొన్న పంటను దగ్గరలో ఉన్న ప్రభుత్వ స్కూలు ఆవరణలో ఆరబెట్టుకోవడం గమ నించిన ఈ ముగ్గురు విలేకరులు గత మే 18 న బాధితున్ని బెదిరించి నీపై ఫిర్యాదు చేసి కేసులు న మోదు చేయిస్తామని భయపె ట్టారని తెలిపారు. ఈ విషయా న్ని ఎవరికీ తెలియకుండా ఉం డడానికి రైతు వద్ద 50 వేల రూ పాయలను అడగడంతో, దీం తో భయపడిన ఆ రైతు 30 వే ల రూపాయలను ముగ్గురికి అందజేయడం జరిగిందని తె లిపారు. రైతుని భయపెట్టి బెదిరించి బలవంతంగా అతని వద్ద నుండి 30 వేల రూపాయ ల నగదును తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కారణంగా ఈ ముగ్గురు వద్ద నుండి రూ 1800 రూపాయల నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సోమవారం ఈ ముగ్గురిని అరెస్టు చేసి న్యాయస్థానం అనుమతితో రిమాండ్ కు పంప డం జరిగిందని తెలిపారు. బల వంతంగా బెదిరింపులకు పాల్పడుతున్న ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా జిల్లా పోలీసు యంత్రంగా కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో నేరడి గొండ ఎస్సై శ్రీకాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్ సరే.. ప్రాజెక్ట్‌పై ఉన్న రోడ్డు పరిస్థితి సంగతేంటి



### గుంతల మయంగా మారిన ప్రాజెక్టు రోడ్డు పట్టించుకోని అధికారులు

**కడెం, జూన్ 30 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కడెం మండలం లోని కడెం ప్రాజెక్టు వద్దకు వెళ్లే రహదారి పూర్తిగా అధ్వాన్నం గా తయారైంది. పూర్తిగా గుత కల మయంగా మారి ప్రజలకు, పర్యాటకులకు తీవ్ర ఇబ్బంది లు కలిగిస్తోంది. ప్రతిరోజు ప ర్యాటకులు అధిక సంఖ్యలోఈ ప్రాజెక్టుకు వస్తుంటారు.ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజా మాబాద్, హైదరాబాద్ తదిత ర ప్రాంతాల నుండి పర్యాటకు లు వస్తుంటారు. వర్షాకాలం ప్రా రంభం కావడంతో ప్రాజెక్టు చు ట్టుపక్కల చెట్లు పచ్చగా మారి పర్యాటకులకు మరో ఊటీ నీ తలపిస్తోంది. ఎంతో ఆనందం గా ఉంటుందని ప్రాజెక్ట్ ను సం దర్శించిన వారు వ్యాఖ్యాని స్తు న్నారు. కవ్వాల్ అడవుల్లో ప ర్యటించి వెళుతున్నారు. కానీ ప్రాజెక్టు వద్ద ఉన్న రోడ్డు మా త్రం వెక్కిరిస్తోంది. ప్రాజెక్టు నుం డి గేట్ల వరకు వెళ్లాలంటే ప ర్యాటకులకు అనేక ఇబ్బంలు పడుతున్నారు. ప్రాజెక్టు పై రోడ్డు బాగు లేక ఇబ్బంది కరం గా ఉందని పర్యాటకులు వా పోతున్నారు.ప్రాజెక్టు పైన రోడ్డు గుంతలు పడి సంవత్సరాలు గడుస్తున్నా అధికారులు కానీ నాయకులు గాని ఏమాత్రం ప ట్టించుకోవడం లేదని స్థాని కు లు ఆరోపిస్తున్నారు.గుంతల లో నుండే ప్రాజెక్టు వరకు వెళు తూ పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. కానీ ఆ గుంత లకు తాత్కాలిక మరమ్మతులు గాని, సీసీ రోడ్డు నిర్మాణం కానీ చేపట్టడం లేదని అంటున్నారు. ఇకనైనా అధికారులు, నాయ కులు స్పందించి ప్రాజెక్టు పైన తాత్కాలిక మరమ్మత్తులు, లే దా సిసి రోడ్ నిర్మాణం చేపట్టి ప్రాజెక్టు సందర్శనకు వచ్చే ప ర్యాటకుల ఇబ్బందులు తొల గించాలని పర్యాటకులు కోరు తున్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాల పంపిణీ

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ జూన్ 30( ప్రజా జ్యోతి ):** పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలో ఇరిగేషన్ సబ్ డివిజన్ కార్యాలయ భవన నిర్మాణ పనులతో పాటు లక్కారం గ్రామ పంచాయతీ పరిధిలోని గంగన్నపేట్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేదింటి సొంతింటి కలలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందని తెలిపారు. నాణ్యమైన ప్రమాణాలతో ఇండ్లను నిర్మించుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటి పాఠశాలలో క్యాబినెట్ విద్యార్థుల ఎన్నిక




**లక్షెట్టిపేట, జూన్ 30 (ప్రజాజ్యోతి):** లక్షెట్టిపేటలో గల ట్రీనిటి హైస్కూల్ యందు క్యాబినెట్ లీడర్లు గా విద్యార్థుల ని ఎన్నుకొనటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా హాజరైన మండల విద్యాశాఖ అధికారి శైలజ,లక్షెట్టిపేట ఎస్ఐ జీ.సురేష్ లకి ఘన స్వాగతం తెలిపి పిల్లలు నృత్యలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్ మాట్లాడుతు ట్రినిటి పాఠశాల లక్షెట్టిపేట యందు క్యాబినేట్ లీడర్లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.పాఠశాల లో మొత్తం 1400 మంది విద్యార్థులు నుండి 48 మంది విద్యార్థులని క్యాబినేట్ లీడర్లుగా ఎన్నుకోవటం జరిగిందని వీరిలో స్కూల్ లీడర్లు,సైన్స్, మ్యాథమెటిక్స్ ల్యాంగ్వేజ్ లీడర్లు,డిసిప్లైన్,స్పోర్ట్స్, క్లాస్ లీడర్లుగా విద్యార్థులకు, బాధ్యతలను అప్పగించామని తెలిపారు. విద్యార్థులకు ఇప్పటి నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాన్ బ్రదర్, ప్రిన్సిపాల్ జోసెఫ్,వైస్ ప్రిన్సిపాల్ రాహుల్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**కలెక్టర్ కి వినతి పత్రం అందించిన ఏఐవైఎఫ్ నాయకులు**
**ఫీజు దోపిడీని అరికట్టాలి**
**ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్**

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30, (ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా పలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠ శాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడు స్తున్నాయ ని, అట్టి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమైక్య జిల్లా కార్య దర్శి మేస్రం భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా కు ఏఐవైఎఫ్ ఆ ధ్వర్యంలో వినతి పత్రం అందిం చారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మె స్రం భాస్కర్ మాట్లాడుతూ ప్ర భుత్వ నింబంధనలకు వ్యతి రే కంగా, విద్యాహక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ పాఠశాలల్లో కోన్ని బుక్ స్టాల్స్ తో కుమ్మకై అధిక ధరలను పాఠ్యపుస్తకాలను అ మ్ముతున్నారనీ అన్నారు. అం తేకాకుండా విద్యార్థులకు అవ సరమయిన స్కూల్ యూని ఫాం, బూట్లు, టై, బెల్ట్ ఇతర స్టేషనరీ ని అధిక సూమురు 10 వేలకు పైన ధరలతో అ మ్ము తున్నారనీ అన్నారు. విద్యాహక్కు చట్టంలోని సెక్షల్ 12(1)(సి) ప్రకారం 25% ఉచిత సీట్లను పేద విద్యార్థులకు కే టాయించడం లేదన్నారు. ప్రై వేటు పాఠశాలల్లో పేరెంట్స్ క మిటీని ఏర్పాటు చేయడం లే దన్నారు. పేరెంట్స్ కమిటీతో చర్చించకుండానే ప్రతి సంవత్స రం ఫీజులను పెంచుతున్నారని అన్నారు. స్కూలు పేరుకు వెన కాల ఇంటర్నేషనల్, ఈ టెక్నో, మోడల్ వంటి తోక పేర్లను తగి లించుకొని అమాయక విద్యా ర్థుల తల్లిదండ్రుల వద్ద నుండి వేలాది రూపాయల పంచుకుం టున్నారని అన్నారు. కావున వెంటనే స్పందించి ప్రభుత్వ ని యమాలకు వ్యతిరేకంగా విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ న డుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై సత్వరమే చర్య లు తీసుకోవాలని అఖిల భార త యువజన సమైక్య నాయ కులు డిమాండ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో కమలే లకన్, మేక ల జితేందర్, ఎండీ రియాజ్, స తీష్, రాజు, తదితరులు పాల్గొ న్నారు.

# ఆర్థిక సహాయం అందజేసి ఉదారత చాటుకున్న మిత్రులు

- బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ
- పోలీసు మిత్రుని కుటుంబ స భ్యులకు 50 వేల ఆర్థిక సహా యం
- గత 3 న అనారోగ్యంతో మృతి చెందిన ఎస్ఐ కుట్టే శివాజీ



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 30, (ప్రజా జ్యోతి):** గత జూన్ 3న అనారోగ్యంతో పోలీస్ కంట్రోల్ రూమ్ పిసి ఆ ర్ లో విధులు నిర్వహిస్తున్న ఎ స్సై కుట్టే శివాజీ అనారోగ్యం తో మరణించారు. ఈ సంద ర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 1989 బ్యాచ్ లో ఉన్న పోలీస్ మిత్రులు అంద రూ కలిసి శివాజీ కుటుంబ స భ్యులైన భార్య కళ్యాణి, కొడు కులు హర్షవర్ధన్ , పృథ్వీరాజ్ లకు రూ, 50 వేల రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ చేతుల మీదు గా అందజేశారు. ఈ సందర్భం గా జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యు లతో మాట్లాడుతూ ఎస్సై కు టుంబాన్ని ఆర్థికంగా ఆదుకుం టామని, ఎలాంటి సమస్యలు న్నా పోలీస్ యంత్రాంగాన్ని సం ప్రదించాలని తెలిపారు. ప్రభు త్వపరంగా హార్థిక సహాయంగా వచ్చిన డబ్బులను జాగ్రత్తగా వినియోగించుకోవాలని తెలి పారు. కుటుంబంలో ఒకరికి ఉ ద్యోగం వచ్చేలా ప్రభుత్వానికి సిఫారసు చేసినట్టు తెలిపారు. ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి త్వరగా వచ్చేలా కార్యచరణ ను పూర్తి చేయాలని పోలీస్ అ సోసియేషన్ అధ్యక్షుడు పెంచ ల వెంకటేశ్వర్లు కు ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో 1989 బ్యాచ్ మిత్రులు పోలీసు ఏ ఎ స్సైలు సయ్యద్ తాజోద్దీన్, రా ఘవేందర్, ఈశ్వర్ సింగ్, తు కారం జహీర్, సుభాష్ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.